


## విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత



బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న జోడాల

**తాళ్లపూడి :** మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు తన సొంత నిధులతో 50 మంది విద్యార్థులకు బస్సు పాస్‌లను శుక్రవారం అందించారు. ఆర్‌టిసి నిబంధనల మేరకు ఈ సంవత్సరం విద్యార్థులకు పాసులు ఇవ్వడానికి అభ్యంతరాలు ఎదురు కావడంతో విషయం తెలుసుకున్న జో డా ల పాసులు అందించేందుకు ముందుకు వచ్చి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వేగేశ్వరపురం ఉన్నత పాఠశాలకు వెళ్లే 50 మంది విద్యార్థులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాలామణి తదితరులు జోడాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయాల సాధనే నిజమైన నివాళి

### సంస్మరణ సభలో వక్తలు

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

ఏచూరి ఆశయం అజరామరం అని, ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు, యావత్తు భారతావనికి తీరని లోటు అని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని అల్యూమినియం అసోసియేషన్ హాల్లో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అధ్యక్షతన జరిగింది. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల జీవన విధానం, సైద్ధాంతిక ఆచరణ, ప్రజల కోసం జీవించే తీరును ఈ సందర్భంగా కొనియాడారు. దేశంలోని రాజకీయవేత్తలంతా సీతారాం ఏచూరి లాంటి వారిని అనుసరిస్తే దేశం బాగుపడుతుందన్నారు. కేరళలో కమ్యూనిస్టుల పాలన దీనికి నిదర్శనం అని అన్నారు. సీతారాం ఏచూరితో వ్యక్తిగతంగా తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యుపిఎ-1 ప్రభుత్వంలో జరిగిన కొన్ని సంఘటనలను ఈ సందర్భంగా తెలిపారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి సీతారాం ఏచూరితో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యార్థి ఉద్యమ రూపకల్పనలో ఏచూరి ముఖ్య భూమిక పోషించారన్నారు. ఆయన నమ్మిన భావజాలాన్ని తుది శ్వాస వరకు కొనసాగించారన్నారు.ఉపాధి హామీ చట్టం, గిరిజన హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి సాధించడంలో సఫలీకృతులయ్యారన్నారు. సోషలిస్ట్ సమాజానికి ప్రతికూల పరిస్థితులు అంటూ ప్రచారం జరుగుతున్న రోజుల్లో 1992 మహాసభలో సీతారాం ఏచూరి ప్రవేశపెట్టిన తీర్మానం, చర్చ యావత్ మహాసభను ఉర్రూతలూగించిందన్నారు. 2024 ఎన్నికల్లో ఇండియా కూటమి ఏర్పాటులో కీలక భూమిక పోషించి మతతత్వ బిజెపికి బ్రేకులు వేశారని గుర్తు చేశారు. ప్రత్యర్థి పార్టీల ప్రతినిధుల సైతం సీతారాం ఏచూరిని మెచ్చుకునేవారని గుర్తు చేశారు.




ఏచూరికి నివాళులర్పిస్తున్న నాయకులు, పలువురు ప్రముఖులు

మాజీ ఎంపీ మీడియం బాబూరావు మాట్లాడుతూ మార్క్సిస్టు అంకిత భావంతో ఆయన పనిచేసిన తీరు మరువలేనిదన్నారు. మార్క్సిజం, లెనినిజం శాస్త్రీయతపై తరగతులను అంతర్జాతీయ స్థాయిలో బోధించిన వ్యక్తి ఏచూరి అన్నారు. మానవాళి ఉన్నంతకాలం కమ్యూనిస్టు సిద్ధాంతం అజరామరం అని అన్నారు. 75ఏళ్ల సందర్భంగా భారతదేశంలో జాతీయ ఉద్యమం, మూలాలు, లక్ష్యాలు, వాటిని సాధించడంలో పాలకుల వైఫల్యాలపై రాజ్యసభలో ఆయన చేసిన చర్చ యావత్ సభ్యులందరినీ ఆలోచింపజేసిందని గుర్తు చేశారు.

మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించే మహోన్నత వ్యక్తి ఏచూరి అని అన్నారు. ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసిపి కేంద్ర కమిటీ నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ పోరాటాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఏచూరి అనేక ఉద్యమాలను ముందుకు నడిపించారని గుర్తు చేశారు. ప్రత్యర్థి పార్టీలు సైతం విమర్శలు చేయలేని నిరాడంబరత, నిబద్ధతతో పనిచేశారన్నారు. భావితరాలకు ఏచూరి గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టికె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏచూరి లాంటి గొప్ప నాయకుడు తెలుగు వాడు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కొండలరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్, సీనియర్ పాత్రికేయులు కృష్ణకుమార్, సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు, టి.తులసి, రాజా, నాయకులు మూర్తి, వెంకటేశ్వరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ రౌతు సూర్యప్రకాశరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్, హాజరైన ప్రజలు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

## హాస్టళ్లలో వసతుల కల్పనకు ప్రాధాన్యత

**ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్**

సంక్షేమ వసతిగృహాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ, పరిశ్రమల అధికారులతో ఆమె సమావేశమయ్యారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ వసతిగృహాల ప్రస్తుత పరిస్థితి, చేపట్టాల్సిన పనులు, అందుకు అనుగుణంగా సిద్ధం చేసిన ప్రతిపాదనలపై వసతిగృహాల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ నివాస యోగ్యంగా లేని, శిథిలావస్థలో ఉన్న వసతిగృహాలను మరో ప్రాంతానికి మార్పు చేయాలన్నారు. మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు సిఎస్‌ఆర్ నిధులను సమకూర్చాలన్నారు. ఈమేరకు పరిశ్రమల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి కడియం బాలికల, బాలుర వసతిగృహాలు, రంగంపేట, దుద్దుకూరు, నల్లజర్ల, కానూరు, తాళ్లపూడి వసతిగృహాల్లో చేపట్టాల్సిన పనుల వివరాలను అందించారు. బిసి సంక్షేమ వసతి గహాలకు సంబంధించి రాజమండ్రి బాలుర, బిసి కాలేజీ బాయ్స్ హాస్టల్, నిడదవోలు బిసి కాలేజ్ గర్ల్స్ హాస్టల్, కానూరు బిసి గర్ల్స్ హాస్టల్స్‌లకు ప్రతిపాదించిన పనులు వివరించారు. రాజానగరం బాలుర హాస్టల్, కోరుకొండ బాలికల కాలేజీ వసతిగృహాలను ఇతర భవనాల్లోకి మార్పు చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆవరణలోని బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ గోకవరం బాయ్స్ హాస్టల్స్‌లో చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా పరిశ్రమల, పరిశ్రమల తనిఖీ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమగ్ర వివరాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు పి.ప్రదీప్‌కుమార్, జిల్లా ఫ్యాక్టరీస్ తనిఖీ అధికారి జి.స్వాతి, సంక్షేమ అధికారులు కెఎస్.జ్యోతి, ఎం.సందీప్, బి.శశాంక పాల్గొన్నారు.

## కొవ్వూరు 1వ వార్డులో 144 సెక్షన్ అమలు

**ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్**

కొవ్వూరు ఒకవ వార్డులో గురువారం గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన అల్లర్ల నేపథ్యంలో 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నామని ఎస్‌పి నరసింహకిషోర్ తెలిపారు. ఒకటో వార్డు రాజీవ్ కాలనీలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపుపై అల్లరిమూకలు రాళ్లదాడి చేశాయి. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి నుండే రాజీవ్ కాలనీ, శ్రీరామ కాలనీలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం పోలీసులు పహారా కాస్తుండగానే ఇరుగ్రూపులు దాడులకు పాల్పడ్డారు. దీంతో భారీ ఎత్తున పోలీసులు రంగంలో దిగి దాడులను అరికట్టారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడారు. వినాయక చవితి ఊరేగింపులో విధ్వంసాలకు పాల్పడిన వారు ఎవరైనా ఉపేక్షించేది లేనిదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొవ్వూరు పట్టణంలో ఒకటో వార్డు రాజీవ్ కాలనీ, శ్రీరామ కాలనీలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఎటువంటి విధ్వంసాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



చిన్నారులతో సాయిబాబా

## పలుచోట్ల అన్నదానాలు


**ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్**

వేములూరులో శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద శుక్రవారం 3వేల మందికి అన్నదానం చేశారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ వేలం నిర్వహించారు. 60 కేజీల లడ్డూను మేడూరు దుర్గసతీష్‌కుమార్ రూ.21,900 దక్కించుకున్నారు. 11 కేజీల లడ్డూను టి.శ్రీనివాస్ రూ.11వేలకు, 6 కేజీల లడ్డూను రెడ్డి పెదపూడి తమ్మిశెట్టి రూ.9వేలకు దక్కించుకున్నారు. వీరిని కమిటీ సభ్యులు సత్కరించారు.

**గోకవరం :** మెయిన్ రోడ్‌లోని పోస్టాఫీసు పక్కన ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. స్థానికులతో పాటూ చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఇందులో పాల్గొన్నారు.

**కడియం :** మండలంలోని వీరవరంలో గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా శుక్రవారం అన్నదానం నిర్వహించారు. సుమారు పది వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జనసేన నాయకులు ఆదిమూలం సాయిబాబా, ఇనుమర్తి ప్రభాత్, గంధం వీరబాబు, ఆదిమూలం పెద్దబ్బు, దొంతంశెట్టి వీరభద్రయ్య, లంక చిన్నా, కొవ్వల నానీ, కేదారి శ్రీనువాస్, దూళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ప్రజాశక్తి - రాజానగరం**

సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చిన మార్పులను యువత ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నన్నయ యూనివర్సిటీ ఆవరణలో యువజన ఉత్సవాలు-2024 శుక్రవారం జరిగాయి. ఎంపీ జ్యోతి ప్రజ్వాలన చేసి వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. దేశంలో 60 శాతానికి పైగా యువత ఉందన్నారు. గతంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారతదేశం నేడు ఐదో స్థానానికి చేరుకుందన్నారు. రాబోయే ఐదేళ్లలో మూడో స్థానానికి చేర్చే దిశలో ఆలోచన చేస్తున్నామన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ యువతలో మంచి నాయకత్వ లక్షణాలు ఉంటేనే విజయాలు సొంతమవుతాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వినూత్నమైన ఆలోచనలకు సృజనాత్మకత జోడించాలని పిలుపునిచ్చారు. ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో యువశక్తి కీలకమన్నారు. రాజమండ్రి నగరంలో దామెర్ల రామారావు ఆర్టిగ్యాలరీ, రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం, నేదునూరి గంగాధర్ గ్రంథాలయం వంటి ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయని, వాటి గురించి యువత తెలుసుకోవాలన్నారు.




యువజనోత్సవాల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

స్టెప్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ కె.శారదదేవి మాట్లాడుతూ ఈ ఏడాది యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా, రాష్ట్ర దేశ స్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవిష్కరణలను నిర్వహిస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల విభాగంలో వ్యక్తిగత బృందాల కేటగిరిలో ఫోక్ డ్యాన్స్ కేటగిరిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, అక్కడ ప్రతిభ చూపిన వారిని జాతీయ స్థాయికి పంపుతామన్నారు.

జిల్లాస్థాయి యువజన నాలుగు విభాగాలకు సంబంధించి నేపద్య విభాగం, సాంస్కతిక విభాగం, జీవన నైపుణ్యం, యువకతి విభాగాలకు సంబంధించి మొత్తం1,369 మంది పాల్గొన్నారు. విసి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్, ఎపిఎస్‌టిఇపి ఎమ్‌డి కె.శారదాదేవి, కాకినాడ సెట్రాజ్ సిఇఒ కెఎస్‌వి.కాశీవిశ్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మృతికి పలువురి సంతాపం

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**



రిటైర్డ్ ఆర్ అండ్ బి డిఇ చింతపల్లి మాణిక్యాలరావు(80) మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. ఆయన పొలమూరు గ్రామంలో జన్మించారు. ప్రస్తుతం రాజమండ్రిలో నివాసం ఉంటున్నారు. ఆయన తండ్రి చింతపల్లి శ్రీనివాసరావు, చిన్నాన్నలు చింతపల్లి సుందరయ్య, చింతపల్లి తిరుమలరావు చదువుకునే రోజుల నాటి నుంచే సిపిఎంకు అభిమానులుగా ఉన్నారు. ఆయన సోదరులు వెంకన్న, శ్రీరాములు సిపిఎంలో సుదీర్ఘకాలం పార్టీ సభ్యులుగా కొనసాగారు. మాణిక్యాలరావు మృతికి సిపిఎం నాయకులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



ఆయాలను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

## ఆయాల సేవలు వెలకట్టలేనివి

**ప్రజాశక్తి- కడియం**

పాఠశాలల్లో ఆయాల సేవలు వెలకట్టలేని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ అన్నారు. కడియం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన 'అమ్మ అమృత హస్తం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ శుభ్రత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఆయాలు, కడియం ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ముగ్గురు ఆయాలను ఘనంగా సత్కరించారు. వీరికి మాస్క్‌లు, గ్లౌజ్‌లు, పండ్లు, బహుమతులను ఉపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీయుద్దీన్, డేవిడ్, శరత్‌బాబు, రామకృష్ణంరాజు, సువర్ణవేణి, పుష్పకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోని సర్కారు

**ప్రజాశక్తి - కొవ్వూరురూరల్**

రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల పాలనలో భవన నిర్మాణ రంగ కార్మికులను పట్టించుకోకపోవడం దారుమని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, అసంఘటిత రంగ కార్మికులకు, ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పిస్తుందని ఎదురుచూసి ఆశాభంగం కలిగిందన్నారు. వంద రోజుల పాలనలో అసంఘటిత కార్మికుల వైపు రాష్ట్ర ప్రభుత్వం చూడలేదన్నారు. నిర్మాణ కార్మికుల జాతీయ సంక్షేమ చట్టాన్ని గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో ద్వారా అమలు చేయకుండా నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని చిదిమేసిందన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా అదే బాట పడుతుందన్నారు. నిర్మాణ కార్మికుల చట్టాన్ని అమలు చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. వంద రోజులైనా ఉచిత ఇసుక అనడమే తప్ప ఇసుక ఎవరికీ అందుబాటులో లేదన్నారు. నిర్మాణాలు నిలిచిపోయి కార్మికులు ఉపాధికి దూరమయ్యారన్నారు. చంద్రన్న బీమా లాంటి భరోసా పథకం ఏర్పాటు చేస్తారని ఆశించిన ప్రతి కుటుంబానికీ ఆశాభంగం కలిగిందన్నారు. నిర్మాణ కార్మికులు పని ప్రదేశంలో చనిపోయినా సర్కారులో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, అసంఘటిత కార్మికులకు, పేదలకు బీమా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకటనలో విడుదల చేసిన వారిలో మైగాపుల నాగేశ్వరరావు, వి.నరసింహ మూర్తి, ఎం.దొరయ్య, ఎం.ఆంజనేయులు ఉన్నారు.

## ఉత్సాహంగా క్రీడాకారుల ఎంపిక పోటీలు

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం బాలికల ఎంపిక జరిగింది. అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. ఆరో తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు అండర్-14, 17 విభాగాల్లో ఎంపికలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, ఖోఖో, యోగాలో క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25న కాకినాడలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరుకానున్నారని డిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవిఎం.సుబ్రహ్మణ్యం, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ ఎవిడి.ప్రసాదరావు, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ జె.రాజ్‌కుమార్, రాజమండ్రి జోన్ సెక్రటరీ డి.విజయవిక్టర్, వ్యాయామ ఉపాధ్యాయులు టి.సునీల్‌కుమార్, శోభాశ్రీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. శనివారం అండర్-17 ఎంపికలు జరుగుతాయన్నారు.



కబడ్డీలో తలపడుతున్న బాలికలు

## రెహ్మాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన రెహ్మాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను స్థానిక ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఈ ప్రదేశంలో ఎగ్జిబిషన్ నిర్వహించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల నిర్వహించలేక పోయారన్నారు. ఈ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు షేక్ అబ్దుల్లా మహ్మద్‌ఖాన్, చింతకాయల దొరబాబు మాట్లాడుతూ 100 రోజుల పాటు కొనసాగే ఈ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌కు రాజమండ్రి నలుమూలల నుంచి వచ్చిన పారిశ్రామికులు తమ ఉత్పత్తులను పరిచయం చేస్తూ 35 స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. ప్రవేశ రుసుము రూ.50 ఉంటుందన్నారు. పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య, పురపాలకశాఖల సమన్వయంతో పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. జెయింట్ వీల్, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయన్నారు. బెడ్ షీట్స్, బెంగాలీ కాటన్ శారీస్, లక్నో శారీస్, నైటీస్, కాస్మోటిక్, గాజులు అనేకమైన ఆటబొమ్మలు, హ్యాండ్లూమ్స్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, మినీ ట్రైన్స్ అనేక రకాల ఫుడ్ స్టాల్స్ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

## పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

**ప్రజాశక్తి- కడియం**



వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. సర్పంచ్ మోసంగంటి సత్యవతి అధ్యక్షతన కడియంలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో తామంతా ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలుగుబంటి నాని, చిలుకూరి నాగేశ్వరరావు, పుట్టా అనురాధ, చిక్కాల ఈశ్వరరావు, వనుం సూరిబాబు, జల్లి కృపారావు, ముత్తా బత్తుల విజయ, ఎంపిడిఒ కె.రత్నకుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గోకవరం :** కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 'మన మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి సిఎం శ్రీకారం చుట్టారని, మండలంలో జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చయాలని క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే పాంప్లెట్లు, స్టిక్కర్లు అన్ని పంచాయతీలకు అందించామన్నారు.

# నేరాలు ఘోరాలు

## బలవంతపు వసూళ్ల కేసులో నిందితునికి రెండేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో డ్వాక్రా గ్రూపు వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన కేసులో ముద్దాయి బొద్దాని రాధా అపర్ణకు న్యాయస్థానం రెండేళ్లజైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించింది. 2015లో ఎపిఎం బొద్దాని రాధాఅపర్ణ పనిచేసేది. ఈ క్రమంలో యానిమేటర్లను వేధించి డ్వాక్రా గ్రూపుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి ఆ డబ్బును సొంత పనులకు వినియోగించుకునేది. డ్వాక్రా సంఘాల నుంచి వసూలు చేసిన రూ.12,74,500లను సొంతానికి వాడుకుని మోసం చేసినట్లు బుంగా మంగాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పటి ఎస్ఐ ఎల్‌వికె.సుమంత్ దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేశారు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీలా శ్యామ్ సుందరి శుక్రవారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చారని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఫిర్యాదు తరుపున ఎపిపి కె.సుధారాణి వాదనలు విన్పించారు.

## దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర రిసార్ట్సులో వంట కుక్ మట్టా దుర్గాప్రసాద్‌పై మద్యం బాటిల్‌తో దాడి చేసిన కోమరిగిరిపట్నం గ్రామానికి చెందిన బన్నీ,రమేష్ సురేష్‌పై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. శుక్రవారం అమలాపురం డిఎస్‌పి ప్రసాద్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మట్టా దుర్గాప్రసాద్ వద్దకు వెళ్లి కేసుపై విచారించారు.

## నాలుగు బైకుల చోరీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామంలో గురువారం రాత్రి ఒకేసారి నాలుగు బైకులు చోరీకి గురయ్యాయి. శివాలయం వీధిలో సెల్ మెకానిక్ శివకు చెందిన బైకు, అక్కడే మరో మోటార్ సైకిల్, ఆంధ్ర బ్యాంకు ప్రాంతంలోని చికెన్ సెంటర్ వద్ద రెండు బైకులు చోరీకి గురయ్యాయి. చోరులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - అమలాపురం

రావులచెరువు సోమవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోవ్వాల నాగలక్ష్మి (55) శుక్రవారం మృతి చెందినట్లు టౌన్ సిఐ వీరబాబు తెలిపారు. అమలాపురం పట్టణం రావుల చెరువు ప్రాంతంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతురాలు నాగలక్ష్మి భర్త నాగేశ్వరరావు, కుమారుడు రాజు, కుమార్తె కట్టా వేణు, మనువలు వెంకట్, మోహన ప్రియ ఇదే ఘటనలో గాయపడడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..అయితే బాణాసంచా అనధికార తయారీ కేంద్ర నిర్వహణకై ఇప్పటివరకు ఎవరిపై కేసు నమోదు చేయలేనట్లు సమాచారం. స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విశేషం. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను మృతుని కుటుంబ సభ్యులను వైసిపి తరపున ఆదుకుంటామన్నారు. బిఎస్‌పి నాయకులు పాలమూరు మోహన్‌బాబు మాట్లాడుతూ మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రూ.20 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - చాగల్లు

పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం సమకూరుతుందని ఎఎంసి మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు అన్నారు. చాగల్లులో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హరిబాబు హాజరై మాట్లాడారు. స్వచ్ఛతాహి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం తెలుగు యువత నాయకుడు నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజం ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎదవ సీనియర్ నాయకులు, కేతా సాహెబ్, కరుటూరి సతీష్, పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్రబాబు, అధికారులు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ మాట్లాడుతూ మొక్కలతోనే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమన్నారు. గ్రామంలోని గృహ యజమానులు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఊర చెరువు చుట్టూ ఉన్న తుప్పలను తొలగించారు.



దమ్మెన్నులో తుప్పలను తొలగిస్తున్న సర్పంచ్, సిబ్బంది


శిక్షణలో మాట్లాడుతున్న కేతన్‌గార్గ్

# నిబద్ధతతో పని చేయాలి

## రుడా వైస్‌చైర్మన్ గార్గ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

లైసెన్స్‌డ్ టెక్నికలం పర్సన్స్(ఎల్‌టిపి)లు నిబద్ధతతో పనిచేయాలని రుడా వైస్‌ఛైర్మన్ కేతన్ గార్గ్ అన్నారు. ఆన్‌లైన్ విధానంలో భవన నిర్మాణ అనుమతులు, లే-అవుట్ అనుమతులు సులభతరం చేసి, భవన నిర్మాణదారులు, లేఅవుట్ డెవలపర్‌లకు నిర్దిష్ట కాలపరిమితిలోనే త్వరితంగా మంజూరు చేయడానికి గాను, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌టిపి) లకు రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో రుడా వైస్ చైర్ పర్సన్ కేతన్‌గార్గ్ అధ్యక్షతన శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్, రిఫ్రెషర్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పూర్తి ప్రొఫెషనల్‌గా బాధ్యత వహిస్తూ, లోపాలు లేకుండా చూసి, అమలులో ఉన్న బిల్డింగ్ రూల్స్, జోనింగ్ నిబంధనలకు అనుగుణంగా బిల్డింగ్/లేఅవుట్ అప్లికేషన్‌లను డిపిఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా నాణ్యతా ప్రమాణాల ప్రకారం అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా నిర్లక్ష్యంగా పనిచేసే వారి లైసెన్స్‌లు రద్దు చేయడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణదారులకు సహకారం అందించేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటామన్నారు. రుడా మాస్టర్ ప్లాన్‌ను త్వరితంగా ప్రభుత్వ మంజూరు పొందేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. త్వరలోనే ఎల్‌టిపిలకు, రుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ప్లానింగ్ ఆఫీసర్ జి.కోటయ్య, ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - చాగల్లు

ప్రతి ఒక్కరికీ పోషకాహారంపై అవగాహన అవసరమని మార్కొండపాడు సెక్టార్ సూపర్‌వైజర్ శిరీష అన్నారు. బ్రాహ్మణగూడెం జడ్‌పిహెచ్‌ఎస్‌లో శుక్రవారం పోషణ్ ముక్త్ భారత్, భేటి బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహారంపై శిరీష అవగాహన కల్పించారు. కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. బాలికల చదువుతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టి.విజయ్ కుమార్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు యోగా

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు సెక్టార్ పరిధిలో గల 69వ నెంబరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవ్‌లో భాగంగా శుక్రవారం ప్రీస్కూలు పిల్లలతో యోగా చేయించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలింతలు, గర్భిణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు టి.సౌదామణి, జి.సుశీల, బి.నీలిమ, సి.విజయకుమారి పాల్గొన్నారు.


జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో భాష్యం ప్రిన్సిపల్స్ తదితరులు

## జిల్లా స్థాయి పోటీలకు భాష్యం విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి భాష్యం స్కూల్ నుండి ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో సత్తాచాటి జిల్లా స్థాయి ఆటల పోటీలకు 20మంది విద్యార్థులు ఎంపికయ్యారు ఖోఖో పోటీలకు ఎం.బిశ్వంత్, బి.రూపేష్, ఎ.ప్రియహాసిని, పి.మహాలక్ష్మి, సిహెచ్.మోహన్, పి.యశ్వంత్, ఎ.గౌతమ్, కె.సందీప్ కబడ్డీకు డి.మంజుశ్రీ, డి.పూజా, పి.కుందన, కె.ఎస్తేరు, వాలీబాల్‌కు కె.శ్రీనివాస్, రెనోబీ, రన్నింగ్‌కు ఎన్.లోకేష్, వై.ఆనంద్‌పాల్, కె.సందీప్, చెస్‌కు జి.మహీధర్, కె.రాంచరణ్ ఎంపికయ్యారు. వీరిని భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి వి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, వ్యాయామ ఉపాధ్యాయులు జె.ప్రసాద్, ఎస్.మంజు, ఉపాధ్యాయులు అభినందించారు

## భౌతిక శాస్త్రంలో ఉన్నత విద్యావకాశాలపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలోని ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ విభాగముల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల మధ్య పరస్పర పరిచయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ సంవత్సరం నూతనంగా మొదటి సంవత్సరం భౌతిక శాస్త్రం ప్రాధాన్యత అంశంగా బిఎస్‌సిలో చేరిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులకు భౌతిక శాస్త్రము, అనుబంధ సబ్జెక్టులలో ఉన్నత విద్య, పరిశోధనల్లో గల ఉన్నత అవకాశాల గురించి అవగాహన కల్పించారు. కళాశాలలో గల అధునాతన కోర్సులు, ప్రయోగశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో మెలిగి కెరియర్‌లో ఉన్నత స్థానం అధిరోహించాలని భౌతిక శాస్త్ర అధిపతి సిహెచ్.కోమలలక్ష్మి తెలిపారు. ఎన్‌సిసి, పీజీ కో-ఆర్డినేటర్ డాక్టర్ భాషా మాట్లాడుతూ చదువుతోపాటు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఆటల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. ఇతర అధ్యాపక బృందం కూడా విద్యార్థులకు అన్ని విషయాలలో తమ తోడ్పాటును అందిస్తామన్నారు.

## పలుచోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఎండ తీవ్రతతో ప్రజలు అల్లాడారు. ఉన్నట్టుండి మధ్యాహ్నం నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుసుకున్నాయి. మేఘాలు కమ్మి భారీ వర్షం కురిసింది. **తాళ్లపూడిలో** అరగంట పాటు భారీ వర్షం కురిసింది. 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉరుములు, మెరుపులకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ వర్షం కారణంగా పలు గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. **ఉండ్రాజవరంలో** ఉరుములు, మెరుపులు, భారీ గాలులతో మొదలైన వర్షం జనజీవనాన్ని సుమారు గంటన్నర పాటు స్తంభింప చేసింది. అప్పటివరకు ఎండ వేడిమితో ఠారెత్తించిన వాతావరణం ఒక్కసారిగా ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో భయం పుట్టించింది. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. అకాల వర్షంతో చిరువ్యాపారులు నానా ఇబ్బందులు పడ్డారు. **చాగల్లు** మండలంలో ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. అప్పటివరకూ ఎండతో, ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు వర్షంతో సేదతీరారు.

### ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి S/o. (లేటు) కలికిమూర్తి, డో.నెం. 104-6-51, బాలాజీపేట, రామకృష్ణ నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజులు నెం. 1) 4903/1967, 2) 2905/1977** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 17-9-2024వ తేదీన నేను కవరులో పెట్టుకొని నా మోటార్ సైకిల్‌పై రాజమహేంద్రవరం హెడ్ పోస్టాఫీసు వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపరచిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

**యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి**
**సెల్: 8008320235**

### దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, రామకృష్ణారావుపేట, కిలిమ్‌వారి వీధి, గొంప కొండలరావు గారి అపార్ట్‌మెంటు కాపురస్తులు బద్ది (లేటు) సుబ్బారావు గారి కుమారుడు బద్ది నాగరాజు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించిన ది. 29-10-1957 సం॥ తేదీన బద్ది బుల్లియ్య అనే తాతయ్య (తాతగారు) నాకు వ్రాయించి ఇచ్చిన శెటిల్‌మెంటు దస్తావేజు నెం. 2333/1957 (SRO, ప్రత్తిపాడు)ను జిరాక్స్ నిమిత్తం ది. 15-9-2024వ తేదీన ప్రస్తుతం అద్దెకు ఉంటున్న మా ఇంటి నుండి కాకినాడ 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా ఒరిజినల్ శెటిల్‌మెంట్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల పై అడ్రస్ నందు గాని, ఈక్రింది సెల్ నెంబరుకు గాని తెలియజేయగలరు.

**బద్ది నాగరాజు, S/o. సుబ్బారావు**
**కాకినాడ, సెల్: 94914 69354**

### పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామ వాసి అయిన లింగం రమాదేవి అను నేను సామర్లకోటలో ది. 10-09-2024వ తేదీన ఇంటి నుండి సామర్లకోట స్టేషన్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెడుతుండగా మార్గ మధ్యలో నా పాస్‌పోర్టు పడిపోయినది. నా పాస్‌పోర్టు నెంబర్: **N6286223.** కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ గలరని కోరుచున్నాను.

**లింగం రమాదేవి**
**W/o. గంగాధర్ బాబు, డోర్ నెం. 15-51**
**హరిజనపేట, వేట్లపాలెం-533434**
**సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా**
**సెల్: 9063332777**

### మహారాజశ్రీ కాకినాడ 7వ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
**O.S.No.840/2020**

Between
**Union Bank of India** ... Plaintiff
Sarpavaram Branch,
Kakinada

and

1. **Mamidala Varalakshmi**
W/o. Ramakrishna
2. **Mamidala Ramakrishna**
S/o. Rama Rao, D.No. 14-8-1B/D3,
Satya Prasanna Nagar,
Bhaskar Estates, Kakinada
... **Defendent's**

పై నెంబరు దావాలో వాదిగారు తనఖా బాకీ వసూలు నిమిత్తం మీపై దావా వేయగా, మీకుఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపినప్పటికి మీరు కావాలని తీసుకుని యుండలేదు. కావున కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 4-10-2024వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి ఆక్షేపణలున్న యెడల తెలుపు కొనవచ్చును. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

**అద్దేపల్లి మురళీధర్,**
వాది తరపు అడ్వకేట్,
డోర్‌నెం. 64-4-10/2, జి-2, సిరితేజ అపార్ట్‌మెంట్, ప్రతాప్‌నగర్, కాకినాడ.
ఫోన్: 9849170270
కాకినాడ
15-9-2024

### SUMMONS
(Substitute Service under order V rule 20 CPC as per orders of the Hon'ble Count)

**IN THE COURT OF THE VIII ADDL JUNIOR CIVIL JUDGE COURT:: KAKINADA**
**O.S. 191/2024**

Between
**KRISHNA GEETHA CONSTRUCTIONS,**
Rep by its Managing Partner
**Seemakurty Bhaskar Rao** ...Plaintiff
AND
**Tatvarty Sunitha** ... Defendant
To
**Tatvarty Sunitha,**
W/o. Tatvarty Srinivasa Rao, aged 45 years, Door No. 3-17-47/26, 4th street, Lakshmi Nagar, Kakinada.

That as per the orders of the Hon'ble court notice is hereby published that you shall appear before the Hon'ble court on 04-10-2024 either in person or through your advocate at **10:30 A.M on 04-10-2024** before the Hon'ble court, if you fail to appear the matter will be heard and decided by the Hon'ble court as per law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble court dated: **12-09-2024.**

**BATCHU RAJESH**
Advocate, Door No. 25-6-37/A, Gamjamvari Street, KAKINADA
Kakinada
19-09-2024

### SARVARAYA TEXTILES LIMITED
**Registered Office: Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh-533001.**
**Email ID: mystlkkd2020@gmail.com CIN: U17120AP1956PLC000814**

**NOTICE is hereby given that:**

**1.** The 68th Annual General Meeting AGM] of the Company is scheduled to be held on Saturday, 28th September, 2024 at 2.30 P.M. at Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh to transact the business as detailed in the Notice convening the Annual General meeting.

**2.** The Register of Members of the Company and the Share Transfer Books of the Company will be closed from 23rd September, 2024 to 28th September 2024 (both days inclusive) for the purpose of Annual General Meeting, in terms of Section 91 of Companies Act, 2013 read with Rule 10 of the Companies (Management & Administration) Rules, 2014.

**3.** The Company could not provide e-voting facility since the demat data could not get activated from the depositories through RTA.

**Members are informed that:**

**(a)** The dispatch of Notice of AGM is being sent to all the Members at their postal address or email address registered with the Company.

**(b)** In case of any queries related to the Annual General Meeting, members can send their queries to **sgsstl@yahoo.com**

**(c)** The manner of voting of members being present in the AGM will be on proportion principle i.e. one share one vote unlike one person one vote principle.

**By order of the Board of Directors For Sarvaraya Textiles Limited**

**Date: 20.09.2024** — **Sd/- Mr.S.B.P.S.Krishna Mohan**
**Place: Andhra Pradesh** — **Managing Director**

### ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, లాలాచెరువు, హౌసింగ్ బోర్డు కాలనీ, డో.నెం. 5-253రు కాపురస్తులు ధర్మలకోట సోమేశ్వరరావు గారి భార్య ధర్మలకోట విజయ, ఆధార్ నెం. 6149 8033 8634 ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

దస్తావేజు నెం. 8230/2022 గల ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, తిలక్‌రోడ్‌లో గల డో.నెం. 86-4-15 రు కాపురస్తులు **గులమ్ దస్తగిరి గారి కుమారుడు ఎండి.అక్బర్,** వయస్సు 56 సం॥లు, ఆధార్ నెం. 8078 1295 2519 గల ఆస్తిని కొనుగోలు చేసుకొనుటకు ఒప్పందం కుదుర్చుకుని ఉన్నారు. ఈదిగువ తెలిపిన ఆస్తిపై ఎవరికైన ఏమైన ఆక్షేపణ ఉన్న ఎడల మాకు ఈ ప్రకటన రోజు నుండి 10 రోజులలో లిఖిత పూర్వకంగా తెలియపరచవలెను. లేనిఎడల ఈ ఆస్తి నిర్వివాద, నిష్పేచి ఆస్తిని నా క్లయింటు నమ్మి రిజిస్టర్ సేల్ డీడ్ చేసుకొనబడును. తరువాత వచ్చిన ఎటువంటి వివాదాలు మా క్లయింట్‌పై బైండోవర్ అవవు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు:</u> తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ గాంధీ ప్రకాశం నగర్ పంచాయతి ప్రస్తుతం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన బ్లాక్ నెం. 3, జోన్ 'సి' చెందిన జిరాయితీ మెరక ఆర్.యస్. నెం. 238/1రు య. 41-31ట్లున్నూ, ఆర్.యస్. నెం. 238/2య. 15-23 ట్లున్నూ, వెరశి య. 56-55ట్లులో య 2-00ట్లులో ఉత్తరం దిశ య. 0-60 ట్లు భూమికి యితరుల తాలూకు భూమితో కలిపి వెంకట్రామయ్య నగర్ అను పేరుతో లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం. 38 రులో పడమర దిశ చ॥గ॥ 95-0ల్కు చ॥మీ॥ 79.42 ర్లు స్థలములో నాచే నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ నందు ఆర్.సి.సి. ఫస్ట్ ఫ్లోర్ నందు ఎ.సి.సి. గల జి+1 మేడ యిల్లు, డోర్ నెం. 73-10-03/2ఎ రు (అసెస్మెంట్ నెం. 1064031244) యింటికి హద్దులు.

**తూర్పు:** అ. 54-0లు యీ నెంబరు ప్లాటులో చక్రవర్తుల చంద్రరావు వగైరాల తాలూకు యిల్లు. **దక్షిణం:** అ. 15-4లు అ. 20-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు. **పడమర:** అ. 54-6లు ప్లాటు నెం. 37రు. **ఉత్తరం:** అ. 15-4లు ప్లాటు నెం. 40రు.

*యీ హద్దుల మధ్య చ॥గ॥ 95.0లు స్థలమున్నూ, అందలి గల యిల్లు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమార్లు వగైరాలున్ను అందలి గల కరెంటు సర్వీసు నెం. 1433055105126256 రున్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు వగైరాలు మంచినీటి కుళాయిన్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు నాకు గల యావత్తు యీజిమెంటు హక్కులతో సహాయున్నూ మీకు విక్రయించడమైనది.*

**K.NARENDRA KUMAR,** Advocate
R/o. D.No. 18-7-14/A, Lingampet, 1st Street, Behind Vambey Houses,
Dt: 20-09-2024 — Rajamahendravaram, Cell: 9948175317



### Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
**A.A.C.F. No. 24 of 2023**

*Between:*
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Sape Suryaprakash and Others ***...Opponents***

<u>7.</u> Pulidindi Raja Sekhar, S/o. P.Nageswara Rao, Hindu, aged 39 years, R/o. D.No. 7-65, Budithi vari peta, Nedunuru, Inavilli Mandal.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 12,89,909/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 7వ అపోనెంట్ అయిన అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

### Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
**A.A.C.F. No. 32 of 2023**

*Between:*
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Tumu Satyaveni and Others ***...Opponents***

<u>1.</u> Tumu Satyaveni, W/o. Tumu Satyanarayana, Hindu, aged 53 years, Proprietor Sri Vinayaka Travels, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.

<u>2.</u> Tumu Satyanarayana, S/o. T.Surya narayana, Hindu, aged 58 years, Proprietor Sri Vinayaka Suppliears, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.

<u>3.</u> Jalluri Gopinadh Swamy, S/o. J.Satyanarayana, Hindu, aged 33 years, Assistant Manager, Cipla Ltd., Konthamuru, Rajamahendravaram, R/o. D.No. 62-15-3/1, backside R.C.M. School, Konthamuru, Rajamahendravaram.

<u>5.</u> Tuti Venkatesh, S/o. T.Sambasivarao, Hindu, aged 55 years, Managing Partner, Shine Intex, D.No. 79-7-5, Old Somulamma Temple Street, Syamala Nagar, Rajamahendravaram.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,82,760/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1, 2, 3 మరియు 5వ అపోనెంట్స్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**By Order of**
**Deputy Registrar of Chits**
KAKINADA

### మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
**I.A.No. 195 /2023 I.A.S.R.No.2678/2021**
**O.S.No.138/2010**

Between
**కలిగినీడి సత్యవతి వగైరాలు** ... **పిటీషనర్లు**
మరియు
**గవర సత్యవతి వగైరాలు** ... **రెస్పాండెంట్లు**
టు
**1) గవర సత్యవతి,** భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
**2) గవర రామారావు,** తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside పిటీషన్ దాఖలు చేయుటలో కలిగిన 592 రోజుల delayను condone చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**తిక్కా వెంకట ప్రసాదరావు,**
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

### మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
**I.A.No. 196/2023 I.A.S.R.No.2678/2021**
**O.S.No. 138/2010**

Between
**కలిగినీడి సత్యవతి వగైరాలు** ... **పిటీషనర్లు**
మరియు
**గవర సత్యవతి వగైరాలు** ... **రెస్పాండెంట్లు**
టు
**1) గవర సత్యవతి,** భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
**2) గవర రామారావు,** తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**తిక్కా వెంకట ప్రసాదరావు,**
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

### మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
**I.A.No. 193 /2023, I.A.S.R.No.2678/2021**
**O.S.No. 138/2010**

Between
**కలిగినీడి సత్యవతి వగైరాలు** ... **పిటీషనర్లు**
మరియు
**గవర సత్యవతి వగైరాలు** ... **రెస్పాండెంట్లు**
టు
**1) గవర సత్యవతి,** భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
**2) గవర రామారావు,** తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యానాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥**లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చు కొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**తిక్కా వెంకట ప్రసాదరావు,**
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075
అమలాపురం
15-9-2024

### మహారాజశ్రీ పెద్దాపురం సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
**<u>I.P.No.11 of 2024</u>**

*<u>Between:</u>*
కందుల సరస్వతి గంగాధర్ ...పిటిషనర్
AND
అడపా రఘు ...రెస్పాండెంట్స్

<u>రెస్పాండెంట్లు:</u>
1. అడపా రఘు S/o. వెంకటేశ్వరరావు, Age 40 years, హిందువు, గోల్డ్ బిజినెస్, రాజమహేంద్రవరం, E.G. జిల్లా.
2. పైడిపల్లి సూర్యనారాయణ మూర్తి S/O. సత్యనారాయణమూర్తి, Age 58 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
3. అప్పికొండ సుదర్శనరావు S/O. రామ్మోహనరావు, Age 72 years, హిందువు, ప్రతాపనగర్, కాకినాడ రురల్, కాకినాడ జిల్లా.
4. ఆదిరాజు ప్రసాద్ S/o. మంగరాజు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
5. కోరుమిల్లి చిట్టిబాబు S/o. తెలీదు, Age 72 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
6. భళ్ళమూడి నాగేశ్వర రామశాస్త్రి S/o. సూర్యనారాయణ, Age 53 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
7. సారా సురేష్ కుమార్ @ బాబీ S/o. రామారావు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
8. బైలపూడి సత్యనారాయణ S/o Not Known, Age 63 years, Hindu, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
9. ఆఫిషల్ రిసీవర్, రాజమహేంద్రవరం, E.G జిల్లా

ఇందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పిటిషనరు తనను ఇన్‌సాల్‌వెంటుగా ప్రకటించమని పై కోర్టు నందు ఇన్ సాల్ వెంటు పిటిషను దాఖలు చేసియున్నాడు. మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు వున్న యెడల **ది. 30-09-2024 తేదీన ఉదయం 10-30** ల లగాయతు స్వయముగా కానీ మీతరపు న్యాయ వాదితో గాని పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.

*(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)*

పెద్దాపురం, 14-09-2024
**M.K.మొహియుద్దీన్**
అడ్వకేట్, పెద్దాపురం

### మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**<u>I.P .No. 4/2024</u>**

*మధ్య:*
గమిడి కాశీ విశాలాక్షి, (భర్త) సూర్యనారాయణ మూర్తి, వయస్సు 39 సం॥లు, డోర్ నెం. 19-167, ఏనుగులమహల్, H/O. కొత్తపేట, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***...పిటిషనర్***
మరియు

***<u>R-1:</u>*** బచ్చు సత్యనారాయణ, (తండ్రి ) పుల్లంరాజు, వయస్సు, 41 సం॥లు, డోర్ నెం. 2-22, మెయిన్ రోడ్, కొత్తపేట, కొత్తపేట విల్లెజ్. కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-2:</u>*** .అద్దంకి రుక్మిణి, (భర్త) బాలమురళీకృష్ణ, వయస్సు 45 సం॥లు, డోర్ నెం 3-25, మండపల్లి విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-3:</u>*** బొక్కా గౌరమ్మ, (భర్త) ఏడుకొండలు, వయస్సు, 40 సం॥లు, డోర్ నెం 19-55, ఏనుగుల మహల్, H/o. కొత్తపేట, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-4:</u>*** . బోలిశెట్టి వెంకటేశ్వరరావు, (తండ్రి) అప్పారావు, వయస్సు48 సం॥లు, డోర్ నెం. 19-60, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-5:</u>*** సలాది వెంకటేశ్వరరావు, (తండ్రి) బులి వెంకన్న, వయస్సు 60 సం॥లు, డోర్ నెం. 19-65 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-6:</u>*** కుడుపూడి సత్యనారాయణ, (తండ్రి) గన్నిరాజు, వయస్సు 55 years, డోర్ నెం. 19-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-7:</u>*** కొవ్వూరి సురేష్ రెడ్డి, S/o. గన్నిరాజు, డోర్ నెం 10-150, పాళీ గ్రామము, అత్తిలి మండలం, ప॥గో॥జిల్లా.

***<u>R-8:</u>*** బయ్యే అమ్మన్న, (తండ్రి) బులి సత్యం, వయస్సు 55 సం॥లు, డోర్ నెం. 19-80 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-9:</u>*** గుబ్బల పళ్ళాలమ్మ (భర్త) వీరాస్వామి, డోర్ నెం 19-99, ఏనుగుల మహల్, కొత్తపేట శివారుకొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-10:</u>*** కుడుపూడి నాగరాజు (తండ్రి) బులి సత్యం, డోర్ నెం 19-71, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

***<u>R-11:</u>*** భారతి శ్రీను (తండ్రి) సత్తియ్య, డోర్ నెం 20-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విల్లెజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***...రెస్పాండెంట్స్***

యిందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ గ్రంధములో రెస్పాండెంట్స్ దివి 18-10-2024 తేదీన వాయిదా అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడం అయినది. **దివి. 18-10-2024 తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపరచుకోనవలెను.

*(కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం)*

కొత్తపేట
-9-202
**జి.నారాయణప్రసాద్**
పిటిషనర్ తరపు న్యాయవాది